# క్రైం కౌంటర్

webisite:www.crimecounter.in ప్రజా సంక్షేమమే అంతిమ లక్ష్యం తెలుగు దిన పత్రిక

సంపుటి : 02 సంచిక : 133 ప్రకాశం, గురువారం 12- 02 - 2026 పేజీలు : 4 వెల. 2 /-







## పారిశుద్ధ్యానికి చిన్నారులే మార్గదర్శకులు!

### కమిషనర్ రమణబాబు



**క్రైమ్ కౌంటర్ న్యూస్.... మార్కాపురం జిల్లా....** గిద్దలూరు పట్టణం. .. మున్సిపాలిటీ పరిధిలోని కొంగలవీడు రోడ్డులో చోటుచేసుకున్న చిన్న సంఘటన పెద్ద సందేశాన్ని ఇచ్చింది. చెత్త బండి రాగానే ఆ వీధి చిన్నారులు షెక్ షిద్రా,బత్తుల రుషిత ఇంటింటి నుంచి పొడి--తడి చెత్తను వేరు చేసి పారిశుద్ధ్య కార్మికులకు అందించడం అభినందనీయం. బాధ్యత పెద్దలకే పరిమితం కాదని, చైతన్యం ఉంటే చిన్నారులూ మార్పుకు దారి చూపగలరని ఈ ఘటన చాటి చెప్పింది. ఈ దృశ్యాన్ని గమనించిన మున్సిపల్ కమిషనర్ రమణబాబు చిన్నారులను అభినందించి చాక్లెట్లు పంచడం కేవలం ప్రోత్సాహం మాత్రమే కాదు---పారిశుద్ధ్యంపై అవగాహనకు అధికారుల మద్దతు కూడా ఉందనే సంకేతం. పట్టణం సుందరంగా మారాలంటే ప్రతి పౌరుడిలో ఇదే స్ఫూర్తి అవసరం. తల్లిదండ్రులు,ఉపాధ్యాయులు బాల్యంలోనే అలవాటు చేసిన శుభ్రత సంస్కారం భవిష్యత్తులో శుభ్రమైన సమాజానికి బాటలు వేస్తుంది. కొంగలవీడు చిన్నారులు చూపిన మార్గం గిద్దలూరంతా అనుసరించే రోజే నిజమైన అభివృద్ధి ప్రారంభం.....

## బైక్ దొంగతనాల ముఠాను అరెస్టు చేసిన మార్కాపురం పోలీసులు...





**క్రైమ్ కౌంటర్ న్యూస్...మార్కాపురం జిల్లా...** చెడు వ్యసనాలకు బానిసలు అయిన యువకులు, మార్కాపురం, వినుకొండ, గుంటూరు, పలు ప్రాంతాలలో బైక్ దొంగతనాలకు పాల్పడుతుండగా గ్రామీణ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టి పట్టుకొని వారి వద్ద నుండి నాలుగు బైకులను స్వాధీనం చేసుకొని కోర్టుకు హాజరు పరుస్తున్నట్లు సిఐ సుబ్బారావు మీడియా ముందు ప్రవేశపెట్టారు.. కార్యక్రమంలో రూరల్ ఎస్సై వేమన సిబ్బంది పాల్గొన్నారు....


## ఏపీ కేబినెట్ సంచలన నిర్ణయం..

**క్రైం కౌంటర్ న్యూస్ , ఫిబ్రవరి 11** రాష్ట్ర సీఎం చంద్రబాబు నాయుడు అధ్యక్షతన జరిగిన కేబినెట్ భేటీలో 24 ఎజెండా అంశాలపై సుదీర్ఘ చర్చల అనంతరం కీలక నిర్ణయాలు తీసుకున్నారు. నంద్యాల జిల్లాలో 250 మెగావాట్ల సౌర విద్యుత్ ప్రాజెక్టు కోసం 1500 ఎకరాల భూమిని ఎన్ఆర్ఈడీసీఏపీకి కేటాయిస్తూ, ప్రతి సంవత్సరం రూ.31 వేలు చెల్లించే ప్రతిపాదనకు ఆమోదం తెలిపారు. అలాగే, ఏలూరు జిల్లా అగిరిపల్లి మండలం తోటపల్లిలో కంప్రెస్ట్ బయోగ్యాస్ ప్లాంట్‌కు 45.60 ఎకరాల ప్రభుత్వ భూమిని ఎన్ఆర్ఈడీసీఏపీకి కేటాయించడానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. ఇక భూముల బదిలీకి సంబంధించి చట్ట సవరణ ముసాయిదా బిల్లుకు కేబినెట్ సభ్యులు ఆమోదం తెలిపారు. విశాఖ జిల్లా గాజువాక రెవెన్యూ గ్రామంలో 1000 చదరపు గజాల వరకూ క్రమబద్ధీకరణ దరఖాస్తుల గడువను మరో ఆరు నెలలు పొడిగిస్తూ కేబినెట్ నిర్ణయించింది. ఇక రాష్ట్రవ్యాప్తంగా అభ్యంతరం లేని ప్రభుత్వం భూముల్లోని నివాసాలను ఆక్రమణల క్రమబద్ధీకరణ దరఖాస్తుల గడువును మరో నాలుగు నెలలు పెంచుతూ ఈ భేటీలో మంత్రులు నిర్ణయం తీసుకున్నారు. ఏపీ ఏఐ లివింగ్ ల్యాబ్స్ కోసం, తిరుపతిలోని ఏపీఎస్డీసీ కోసం డిజాస్టర్ రికవరీ సెంటర్ ఏర్పాటుకు సైతం కేబినెట్ ఆమోదం తెలిపారు. అటు కృష్ణా జిల్లా కీసరలో సర్వే నెం.29/8లోని 3.84 ఎకరాల భూమిని కస్టమ్స్ కమిషనరేట్ కార్యాలయం, నివాస గృహాల నిర్మానికి కోసం ఉపయోగించేందుకు ఇచ్చిన జీవోలో మార్పు చేస్తూ కేబినెట్ నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది.



## రంజాన్ రోజుల్లో ప్రార్థనల కోసం వెసులుబాటు

### - సీఎం ,కి, మైనారిటీ మంత్రి ,కి కృతజ్ఞతలు ఇర్ఫాన్



GOVERNMENT OF ANDHRA PRADESH
GENERAL ADMINISTRATION (POLITICAL.B) DEPARTMENT

Circular Memo.No.1638458/GAD01/POLI/1/2026 Dated: 09-02-2026.

Sub:- Festivals - Ramzan Festival - Permission to all Government Employees of Andhra Pradesh belonging to Muslim community including Teachers, Outsourcing and Contract employees, Swarna Gramam /Swarna Wardu to leave Offices / Schools early by an hour before closing time during the period from 18.02.2026 to 19.03.2026 - Accorded.

Ref:- 1. From the President, All Minority Employees Welfare Association of Andhra Pradesh (ALL MEWA), Nandyal District, Letter, dated: 19.12.2025.
2. From the President, Minority Teachers Association (MTA), Amaravati, A.P., Lr. No.133/MTA-AP/2026, dated 20.01.2026.
3. From the CEO, AP State Waqf Board, Vijayawada, Lr.F.No.E1/14/2016-AP, Dated.05.02.2026.

** **

Government hereby permit all the employees who profess Islam including Teachers and person hired on contract, outsourcing basis and also Swarna Gramam /Swarna Wardu to leave their Offices/ Schools early by an hour before closing time on all working days during the Holy month of "Ramzan" i.e. from 18.02.2026 to 19.03.2026 to perform necessary rituals as per guidelines issued by the concerned authorities, except when their presence is required due to exigencies of services during the above said period.

K.VIJAYANAND
CHIEF SECRETARY TO GOVERNMENT

To
All the Departments of Secretariat.
All the Head of the Departments.
(with a request to communicate all Subordinate offices under their control).
All the Collectors & District Magistrates in the State.
The CEO, A.P. State Waqf Board, Vijayawada.
Copy to:
The Minorities Welfare Department.
The Director, I&PR Dept., Vijayawada.
The Pay & Accounts Officer, A.P., Mangalagiri.
The President, ALL MEWA, Nandyal District.
SC/SF (1638458).

//FORWARDED::BY ORDER//

SECTION OFFICER

**క్రైమ్ కౌంటర్ న్యూస్ ....మార్కాపురం జిల్లా....** రంజాన్ పవిత్ర మాసంలో వివిధ ప్రభుత్వ కార్యాలయాలు/పాఠశాలలలో పనిచేసే ముస్లిం ఉద్యోగులందరూ సాయంత్రం పనివేళల ముగింపు కంటే ఒక గంట సమయం ముందుగానే ప్రార్థనల నిమిత్తం బయటకు వెళ్లేందుకు అనుమతులు మంజూరు చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిన ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు ,కి మరియు రాష్ట్ర న్యాయ మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండీ ఫరూక్ ,కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపిన మార్కాపురం జిల్లా గిద్దలూరు నియోజకవర్గం మైనారిటీ యువ నాయకులు షేక్. ఇర్ఫాన్....



**క్రైమ్ కౌంటర్ న్యూస్.... మార్కాపురం జిల్లా....** స్థానిక విశ్వనాథపురం లో నూతనంగా ఏర్పాటుచేసిన శ్రీ శివరాం టీవీఎస్ షోరూంను ప్రారంభించిన గిద్దలూరు మాజీ శాసనసభ్యులు, మార్కాపురం నియోజకవర్గ వైసీపీ ఇన్చార్జ్ అన్నా వెంకట రాంబాబు..అన్నా వెంకట రాంబాబును శాలువాతో సత్కరించి మెమొంటోను అందించిన షోరూం అధినేతలు కంకణాల అనిరుద్, షరాబు సత్యనారాయణ మరియు షరాబు భాను ప్రసాద్ షరాబు కృష్ణదీప్..కార్యక్రమంలో పాల్గొన్న వైసీపీ రాష్ట్ర నాయకులు షంషీర్ అలీబేగ్, కె.వి.రమణారెడ్డి, సాని కొమ్ము శ్రీనివాస్ రెడ్డి, జిల్లా కార్యదర్శి గోలమారి చెన్నారెడ్డి, మాజీ మండల అధ్యక్షులు జి శ్రీనివాసులు, కంబాలపాడు మాజీ సర్పంచ్ పులి గొర్ల శ్రీనివాసులు, మైనార్టీ నాయకులు ముల్లా జాకీర్, మందలపు శ్రీనివాసరెడ్డి తదితరులు....

## రెవిన్యూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా! తహాసిల్దార్ ఎండి హుస్సేన్



**క్రైం కౌంటర్ ప్రతినిధి వలేటివారిపాలెం పోకూరి మాల్యాద్రి,** మండలంలోని ఉన్న రెవెన్యూ సమస్యలను పరిష్కారిస్తానని తహాసిల్దార్ ఎస్ఎండి హుస్సేన్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమస్యల పరిష్కారంకు ప్రత్యేక ప్రణాళికలనురూపొందిస్తామని చెప్పారు. సిఎస్ పురం నుంచి బదిలీపై ఆయన ఇక్కడికి వచ్చారు. ఇప్పుడు వరకు పనిచేసిన నయీం బాస జనవరి 31న పదవి విరమణ చేశారు. అధికారులు, సిబ్బంది తో సమావేశము నిర్వహించారు. వారిని పరిచయం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో డిటి మధుబాబు, ఆర్ ఐ. ప్రసాదు, విఆర్ఓ మస్తాన్ తదితరులు పాల్గొన్నారు.

## త్రిపురాంతకం, శ్రీశైలం వెళ్లే భక్తులకు ఎలాంటి ఆటంకాలు లేకుండా చూడాలి..







**క్రైమ్ కౌంటర్ న్యూస్.... మార్కాపురం జిల్లా.....** త్రిపురాంతకం, శ్రీశైలం వెళ్లే భక్తులకు ఎలాంటి ఆటంకాలు లేకుండా చూడాలి...... జాయింట్ కలెక్టర్ శ్రీనివాసులు...........పత్రికా ప్రకటన.... దోర్నాల.... 11-2-26..... మహా శివరాత్రి సందర్భంగా శ్రీశైలం, దోర్నాలకు వెళ్లే భక్తులకు ఎలాంటి ఆటంకాలు లేకుండా చూడాలని జాయింట్ కలెక్టర్ పి. శ్రీనివాసు లు అధికారులను ఆదేశించారు. బుధవారం పెద్ద దోర్నాలలోని ఎం.పి.డి.ఓ కార్యాల యంలో పోలీస్, రెవిన్యూ, పంచాయ తీ రాజ్, ఆర్ఁడ బి, తదితర శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడు తూ దోర్నాల, శ్రీశైలం 40 కిలోమీటర్ల పరిధిలో ట్రాఫిక్ ను దృష్టిలో ఉంచుకొని దోర్నాల లో ట్రాఫిక్ కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసుకోవాలన్నారు. వాహనాల పార్కింగ్ దగ్గర త్రాగునీరు, టాయిలెట్స్ ఏర్పాట్లు చేసుకోవాలన్నారు. 2వేల వాహనాలు ఆగేందుకు దోర్నాల లలో అవకాశం ఉందని జేసీ కి అధికారులు వివరించారు. పార్కింగ్ స్థలం లో షామియానాలు., కుర్చీలు, త్రాగునీరు ఏర్పాటు చేసుకోవా లని ఆదేశించారు. ఈకార్యక్రమంలో ఇన్ ఛార్జి సబ్ కలెక్టర్ శివరామిరెడ్డి, డీఎస్పి నాగరాజు తదిత రులు పాల్గొన్నారు.....

# మహాశివరాత్రి సందర్భంగా జిల్లాలోని శివాలయాల వద్ద కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు: ప్రకాశం జిల్లా ఎస్పీ శ్రీ వి.హర్షవర్ధన్ రాజు, ఐపీఎస్

## భక్తులు, ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా పటిష్టమైన పోలీసు బందోబస్తు

## ట్రాఫిక్ నియంత్రణ, వాహనాల పార్కింగ్‌పై ప్రత్యేక దృష్టి

## ఇతర శాఖల సమన్వయంతో పండగ కార్యక్రమాలు ప్రశాంతంగా నిర్వహణ



**క్రైమ్ కౌంటర్ న్యూస్....ప్రకాశం జిల్లా....** తేది:15.02.2026న మహాశివరాత్రి పండుగ సందర్భంగా అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో ప్రముఖ దేవాలయాలు, శైవక్షేత్రాలు వద్ద నిర్వహించే తిరునాళ్ళు, రథోత్సవాలు, ఘాట్లు మరియు తీర ప్రాంతాల వద్ద పటిష్ట పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేసినట్లు జిల్లా ఎస్పీ , తెలియచేసారు. ప్రముఖ శివాలయాలకు దర్శనానికి, తిరునాళ్ల సందర్భంగా అధిక సంఖ్యలో విచ్చేసే భక్తులు మరియు ప్రజలకు ఎటువంటి భద్రతా లేదా ట్రాఫిక్ అంతరాయం కలగకుండా ముందస్తుగా ట్రాఫిక్ మళ్లింపు ప్రణాళిక రూపొందించి, పార్కింగ్ ఏర్పాట్లు సమర్ధవంతంగా అమలు చేయాలని ఎస్పీ గారు ఆదేశించారు. భక్తులు ఎలాంటి ఇబ్బందులు లేకుండా స్వామివారి దర్శనం చేసుకునే విధంగా ఆలయ ప్రవేశ మార్గాలు, క్యూ లైన్లు, ఎంట్రీ మరియు ఎగ్జిట్ గేట్ల వద్ద పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేయాలని సూచించారు. అలాగే అత్యధిక సంఖ్యలో భక్తులు దర్శనార్థం వస్తారు కావున తొక్కిసలాటకు గాని, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా, అసాంఘిక శక్తులకు తావు లేకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని పోలీసు అధికారులకు తెలియజేశారు. శివాలయాలు, ఘాట్లు, తీర ప్రాంతాల వద్ద భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా పోలీసు అధికారులు మరియు సిబ్బందితో పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేయాలని సూచించారు. భక్తులకు ఇబ్బందులు కలగకుండా అవసరమైన మేరకు ఫ్లెక్సీలు, సైన్ బోర్డులు, ఎంట్రీ--ఎగ్జిట్ సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలని తెలిపారు. సాంకేతికతను పూర్తిగా వినియోగించుకుంటూ డ్రోన్ కెమెరాలు, సీసీ కెమెరాల ద్వారా ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. అలాగే దేవాదాయ, రెవిన్యూ శాఖల అధికారులు మరియు ఇతర సంబంధిత శాఖల సమన్వయం, సహాయ సహకారాలతో ఎక్కడా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా పండగ కార్యక్రమాలు ప్రశాంత వాతావరణంలో సజావుగా జరిగేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. మహాశివరాత్రి సందర్భంగా జిల్లా వ్యాప్తంగా ఉన్న శివాలయాలకు భారీ సంఖ్యలో భక్తులు తరలివచ్చే అవకాశం ఉన్నందున, భక్తులు పోలీసు శాఖ సూచనలు తప్పనిసరిగా పాటించి సహకరించాలని విజ్ఞప్తి చేశారు. పండుగ రోజున ప్రజలు ఏదైనా అనుకోని సంఘటనల గురించి సమాచారం తెలిపేందుకు కంట్రోల్ రూమ్ ఏర్పాటుకు చర్యలు చేపట్టాలన్నారు. పోలీసుశాఖకు సందర్శకులు సహకరించాలని, అనుమానాస్పద వ్యక్తుల కదలికలు ఏమైనా ఉంటే స్థానిక పోలీసు వారికి గాని లేదా 112/100 నంబర్లకు గాని తెలియపరచాలని జిల్లా ఎస్పీ , ప్రజలను కోరారు....

# లాభ సాటి వ్యవసాయంను చేయాలి!ఏవో కె.వి శేషారెడ్డి





**వలేటివారిపాలెం క్రైశీ కౌంటర్ ప్రతినిధి పోకూరి మాల్యాద్రి,**మండలం లోని అంకభూపాలపురం రైతుసేవ కేంద్రం లోని పొలంపిలుస్తుంది కార్యక్రమాన్నీ మండల వ్యవసాయ అధికారి కె వి శేషారెడ్డి బుధవారం నిర్వహించారు. అయన రైతులను ఉద్దేశిస్తూ గ్రామం లోని రైతులందరు రైతు సేవా కేంద్రం సిబ్బంది ద్వారా సాగు యాజమాన్య పద్ధతులలో మెళుకువలను తెలుసుకొని లాభసాటి వ్యవసాయం చేయాలనీ కోరారు. డ్రోన్ సేవలను ప్రభుత్వం వారు ప్రవేశ పెట్టిన డ్రోన్ ఉబెరిజషన్ మొబైల్ ద్వారా బుక్ చేసుకొని వ్యవసాయ ఖర్చులను తగ్గించుకోవాలని కోరారు. స్థానిక రైతు వరి పంటను పరిశీలించి ఎరువుల యాజమాన్య పద్దతులపై తగు సూచనలను వివరించారు. యూరియా వినియోగం తగ్గించి సేంద్రియ వ్యవసాయము నాకు మారాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ సిబ్బంది బాలకృష్ణ , హరికృష్ణ రెడ్డి , సంతోష్ , గ్రామ రైతులు పాల్గొన్నారు.

# సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి




**క్రైం కౌంటర్ ప్రతినిధి కంచర్ల మల్లికార్జున రావు నియోజకవర్గ ఇన్చార్జి కందుకూరు,**సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని ఏఐటీయుసి సిఐటియు నాయకులు పిలుపునిచ్చారు. స్థానిక యుటిఎఫ్ కార్యాలయంలో బుధవారం ఏఐటియుసి, సిఐటియు నాయకుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ దేశంలో బిజెపి పాలన వచ్చిన దగ్గర నుండి కార్మికుల హక్కులను కాలరాస్తూ పోరాడి సాధించుకున్న చట్టాలను సైతం నిర్వీర్యం చేసే విధంగా సన్నాహాలు చేస్తున్నారని వారు ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వం చేస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలకు తిప్పికొడుతూ నిర్వహిస్తున్న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో అన్ని కార్మిక సంఘాల నుండి అధిక సంఖ్యలో పాల్గొని సమ్మెను విజయవంతం చేయాలని కోరారు. స్థానిక ఎల్ఐసి కార్యాలయం నుండి ర్యాలీగా బయలుదేరి సబ్ కలెక్టర్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించడం జరుగుతుందని వారు తెలిపారు. కందుకూరు నియోజకవర్గం లో ఉన్న అన్ని సంఘాల కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని సమ్మెను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి బూసి సురేష్ బాబు, ఏఐటీయూసీ నియోజకవర్గ కార్యదర్శి వై ఆనందమోహన్, సిఐటియు పట్టణ కార్యదర్శి సల్మా, సిఐటియు పట్టణ సహాయ కార్యదర్శి ఎస్ ఏ గౌస్, సిఐటియు పట్టణ నాయకులు డిఎం రాయుడు తదితరులు పాల్గొన్నారు.

# బడ్జెట్ సమావేశాలు





**క్రైం కౌంటర్ ప్రతినిధి కంచర్ల మల్లికార్జున రావు నియోజకవర్గ ఇన్చార్జి కందుకూరు,**రాష్ట్ర అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల తొలి రోజు సందర్భంగా సహచర ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో పాటు ఎమ్మెల్సీ ప్రభుత్వ విప్ కంచర్ల శ్రీకాంత్ బుధవారం సమావేశాలకు హాజరయ్యారు. ఈ సందర్భంగా గవర్నర్ బడ్జెట్‌పై ప్రసంగిస్తూ రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు, భవిష్యత్ ఆర్థిక ప్రణాళికలపై ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను వివరించారు. సమావేశాలు ప్రశాంతంగా ప్రారంభమై, రాబోయే రోజులలో బడ్జెట్‌పై విస్తృత చర్చలు జరగనున్నాయి.

# మహాశివరాత్రి ఉత్సవాలకు శ్రీకారం



**గుడ్లూరు క్రైశీ కౌంటర్ ప్రతినిధి** మహాశివరాత్రి పండుగ పర్వదినాన్ని పురస్కరించుకొని గుడ్లూరు మండల కేంద్రంలో పునర్నిర్మాణంలో ఉన్న నీలకంఠేశ్వర స్వామి వారి ఆలయం వద్ద ఆలయ నిర్మాణం కమిటీ నిర్వాహకుల ఆధ్వర్యంలో తిరునాళ్ల ఉత్సవాలను నిర్వహించుటకు గ్రామస్తులునిశ్చయించారు. అందులో భాగంగా బుధవారం ఉదయం 10 గంటలకు నిర్మాణంలో ఉన్న ఆలయం వద్ద ఆలయ అర్చకులు ఆలయ నిర్మాణ కమిటీ సభ్యులు కొబ్బరికాయలు కొట్టి కరెంటు ప్రభ నిర్మాణానికి పూజా కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు మాట్లాడుతూ తిరునాళ్లలో కరెంటు ప్రభ రెండు బృందములచే కోలాటంనెల్లూరు వారిచే పాట కచ్చేరి, అలాగే చిన్నపిల్లలచే భరతనాట్యము మొదలగు సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని ఆలయ కమిటీ సభ్యులు తెలియజేశారు. ఆలయ సమీపంలో తాత్కాలికంగా ఏర్పాటు చేసిన మందిరంలో శివలింగాన్ని ఉంచి ఆ శివలింగమునకు భక్తులు తామే స్వయంగా అభిషేకం చేసుకునేటట్లుగా ఏర్పాటు చేస్తున్నామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో గుడ్లూరు మండలంలోని ఆయా గ్రామాల ప్రజలు గుడ్లూరు గ్రామ ప్రజలందరూ పాల్గొని స్వామి వారి యొక్క ఆశీస్సులను పొందవలసిందిగా తెలియ జేశారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మేకపోతుల రాఘవయ్య, పువ్వాడి వేణుగోపాల్,రావూరి వేణు గోపాల్, కాపులూరి మాల్యాద్రి పాలకీర్తి బ్రహ్మయ్య చిట్యాల సుధాకర్, కందుల నాగరాజు,వేజెండ్ల వెంకటరామరాజు, తోకల వెంకటేశ్వర్లు, జంపాల. ప్రసాద్, గుర్రం ఆదినారాయణ (విలేకర్ )ఆర్య వైశ్యులు అమరా మాల్యాద్రి,ఎయిర్టెల్ చిన్న,గొల్ల అచ్యుత్, నూనె సాయి కిషోర్ గుర్రం శశిధర్ కొత్తూరు రాజేంద్రప్రసాద్ గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఉచితంగా అన్నదానం



**క్రైం కౌంటర్ ప్రతినిధి కంచర్ల మల్లికార్జున రావు నియోజకవర్గ ఇన్చార్జి కందుకూరు,** పట్టణంలోని అన్నా క్యాంటీన్ లో బిఆర్ ఆక్స్ ఫోర్డ్ బెజవాడ నరేంద్ర బాబు, విద్యాసంస్థల డైరెక్టర్, కుమారుడు బెజవాడ వెంకట సాయి ధీమంత్ పుట్టినరోజు సందర్భంగా బుధవారం ఉచితంగా ఆహారం అంద జేశారు .ఈ కార్యక్రమంలో అన్నా క్యాంటీన్ చైర్మన్ ఉన్నం కొండల రావు , బెజవాడ నరేంద్ర, జి బాల భాస్కర్, ఇంటూరి మహేంద్ర, తదితరులు పాల్గొని అన్న సేవ కార్యక్రమం నిర్వహించారు.

# లెర్నర్ష్ కు శిక్షణ తరగతులు




**వలేటివారిపాలెం క్రైశీ కౌంటర్ ప్రతినిధి పోకూరి మాల్యాద్రి,**వలేటివారిపాలెం స్వర్ణ గ్రామం లోఅక్షర ఆంధ్ర కార్యక్రమం లో భాగంగా వాలంటీర్స్ ద్వారా లెర్నర్స్ కు తరగతులు బుధవారం జరిగాయి. ఈ కార్యక్రమంలో శంకరరావు , డిప్యూటీ ఎంపీడీవో నారాయణరావు, డిప్యూటీ ఎంపీడీవో ( ఎస్ జి ఎస్ డబ్ల్యు)బి. రాంబాబు పాల్గొన్నారు.

## టి ఆర్ ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల (స్వయం ప్రతిపత్తి) పునరుద్ధరణకై ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి కృషి




**క్రైం కౌంటర్ ప్రతినిధి టి. నాగ బ్రహ్మం కందుకూరు రూరల్,**టి ఆర్ ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల (స్వయంప్రతిపత్తి) కందుకూరు లో ఎన్ సీ సి యూనిట్ పునరుద్ధరించాలని కళాశాల ప్రిన్సిపాల్, డాక్టర్ ఎం. రవి కుమార్, ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరావు, స్కంధపురి సేవా సమితి చైర్మన్ పువ్వాడి మౌనిక సహకారంతో ఎంపీవేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డికు వినతి పత్రమును అందజేశారు. వెంటనే స్పందించిన వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డిపార్లమెంట్ సమావేశాల సందర్భంగా, ఢిల్లీలో కేంద్ర రక్షణ శాఖ మంత్ర రాజ్ నాథ్ సింగ్ ని కలిసి టీఆర్ఆర్ కళాశాలలో ఎన్ సీ సి యూనిట్ ను పునరుద్ధరించాలని కోరారు. రాజ్ నాథ్ సింగ్ సానుకూలంగా స్పందించారని ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి తెలియజేశారు. కళాశాలకు ఎన్సిసి యూనిట్ మంజూరు చేస్తామని ఎంపీ కు హామీ ఇచ్చారు .ఈ విధంగా కళాశాల యొక్క సమస్యను పరిష్కరించడానికి వెంటనే చొరవ చూపించిన ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి , ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు , స్కంధపురి సేవా సమితి చైర్మన్ పువ్వాడి మౌనిక కు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం రవికుమార్ కళాశాల సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు ధన్యవాదాలను తెలియజేశారు. కళాశాలలో ఎన్సిసి యూనిట్ ప్రారంభమై కందుకూరు పరిసర ప్రాంత విద్యార్థిని విద్యార్థుల యొక్క భవిష్యత్తుకు బంగారు బాటలు వేయడానికి టి ఆర్ ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల సిద్ధంగా ఉందని ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ తెలియజేశారు.

## బ్రహ్మంగారి స్వామిని దర్శించుకున్న సింగరకొండ సత్రం విశ్వబ్రాహ్మణ కమిటీ సభ్యులు



**క్రైం కౌంటర్ ప్రతినిధి కంచర్ల మల్లికార్జున రావు నియోజకవర్గ ఇన్చార్జి కందుకూరు,** పట్టణంలోని రాళ్ల వీధిలో బ్రహ్మంగారి స్వామి ఆలయం లోని స్వామిని సింగరకొండ క్షేత్రం విశ్వబ్రాహ్మణ అన్నదాన సత్రం కమిటీ సభ్యులు దక్షించుకున్నారు. కమిటీ సభ్యులను పట్టణంలోని విశ్వబ్రాహ్మణ ఆలయ కమిటీ సభ్యులు ఆహ్వానించి అభినందించారు. మార్చి రెండవ తేదీన జరగబోయే తిరుణాల కు కందుకూరులోని పలువురు కమిటీ కమిటీ నాయకులకు ఆహ్వానిమిచ్చినట్లు తెలిపారు. విశ్వబ్రాహ్మణ సంఘ నాయకులు, ప్రజలు కలిసి జరగబోయే తిరుణాలను సందర్శించుకుని ఆశీర్వాదాలు పొందాలని కోరారు. విశ్వబ్రాహ్మణ ప్రజానికానికి అన్నదండలుగా ఉంటామని ఎవరికి ఏ సమస్య వచ్చినా ముందు సమస్య తీర్చే దిశగా ప్రయత్నం చేస్తామని తెలిపారు .ఈ కార్యక్రమంలో ఆలయ ప్రెసిడెంట్ ఏ. రాజేశ్వర చారి, విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ సి,హెచ్ మధుబాబు, ఎం. వెంకటేశ్వర్లు, ఏ హరిబాబు, పి. ప్రసాద్, బి బాలబ్రహ్మం, ఏ చంద్రశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

## వారానికి నాలుగు రోజులు రామేశ్వరం-తిరుపతి రైలు



**క్రైం కౌంటర్ న్యూస్ , ఫిబ్రవరి 11** చెన్నై: ప్రముఖ పుణ్యక్షేత్రాలైన రామనాథపురం జిల్లా రామేశ్వరం-తిరుపతి మధ్య ఇకనుండి వారంలో నాలుగు రోజులు రైళ్లను నడవనున్నట్లు దక్షిణ రైల్వే ప్రకటించింది. ఆది, గురు, శుక్రవారాల్లో రామేశ్వరంనుండి తిరుపతికి, అలాగే సోమ, శుక్ర, శనివారాల్లో తిరుపతి నుండి రామేశ్వరానికి వారానికి మూడు రోజులు మాత్రమే ఎక్స్‌ప్రెస్ రైళ్లను నడుపుతున్నారు. ఈ రైళ్లలో రద్దీ పెరిగిన దృష్ట్యా ఇకపై అదనంగా ఒకరోజు రైళ్లను నడపనున్నట్లు రైల్వే అధికారులు తెలిపారు.

## శివాలయాల వద్ద భద్రత ఏర్పాట్లు: జిల్లా ఎస్పీ వి.హర్షవర్ధన్ రాజు



**ఒంగోలు క్రైశీ కౌంటర్ ప్రతినిధి,**మహాశివరాత్రి పండుగ సందర్భంగా అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో ప్రముఖ దేవాలయాలు, శైవక్షేత్రాలు వద్ద నిర్వహించే తిరునాళ్ళు, రథోత్సవాలు, ఘాట్లు తీర ప్రాంతాల వద్ద పటిష్ట పోలీస్ బందోబస్తు ఏర్పాట్లజిల్లా ఎస్పీ వి. హర్షవర్ధన్ రాజు అన్నారు.

ప్రముఖ శివాలయాలకు దర్శనానికి, తిరునాళ్ల సందర్భంగా అధిక సంఖ్యలో విచ్చేసే భక్తులు మరియు ప్రజలకు ఎటువంటి భద్రతా లేదా ట్రాఫిక్ అంతరాయం కలగకుండా ముందస్తుగా ట్రాఫిక్ మళ్లింపు ప్రణాళిక రూపొందించి, పార్కింగ్ ఏర్పాట్లు సమర్థవంతంగా అమలు చేయాలని ఆదేశించారు. భక్తులు ఎలాంటి ఇబ్బందులు లేకుండా స్వామివారి దర్శనం చేసుకునే విధంగా ఆలయ ప్రవేశ మార్గాలు, క్యూ లైన్లు, ఎంట్రీ మరియు ఎగ్జిట్ గేట్ల వద్ద పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేయాలని సూచించారు. అత్యధిక సంఖ్యలో భక్తులు దర్శనార్థం వస్తారనీ పేర్కొన్నారు.తొక్కిసలాటకు గాని, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా, అసాంఘిక శక్తులకు తావు లేకుండా ముందస్తు చర్యలను చేపట్టాలని పోలీసు అధికారులకు తెలియజేశారు. శివాలయాలు, ఘాట్లు, తీర ప్రాంతాల వద్ద భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా పోలీసు అధికారులు , సిబ్బందితో పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేయాలని సూచించారు. భక్తులకు ఇబ్బందులు కలగకుండా అవసరమైన మేరకు ఫ్లెక్సీలు, సైన్ బోర్డులు, ఎంట్రీ–ఎగ్జిట్ సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలని తెలిపారు. సాంకేతికతను పూర్తిగా వినియోగించుకుంటూ డ్రోన్ కెమెరాలు, సీసీ కెమెరాల ద్వారా ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు.దేవాదాయ, రెవిన్యూ శాఖల అధికారులు ఇతర సంబంధిత శాఖల సమన్వయం, సహాయ సహకారాలతో ఎక్కడా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా పండగ కార్యక్రమాలు ప్రశాంత వాతావరణంలో సజావుగా జరిగేలా చర్యలను తీసుకోవాలని సూచించారు. మహాశివరాత్రి సందర్భంగా జిల్లా వ్యాప్తంగా ఉన్న శివాలయాలకు భారీ సంఖ్యలో భక్తులు తరలివచ్చే అవకాశం ఉన్నందున, భక్తులు పోలీసు శాఖ సూచనలను పాటించి సహకరించాలని విజ్ఞప్తి చేశారు.పండుగ రోజున ప్రజలు ఏదైనా అనుకోని సంఘటనల గురించి సమాచారం తెలిపేందుకు కంట్రోల్ రూమ్ ఏర్పాటుకు చర్యలు చేపట్టాలన్నారు. పోలీసుశాఖకు సందర్శకులు సహకరించాలని, అనుమానాస్పద వ్యక్తుల కదలికలు ఏమైనా ఉంటే స్థానిక పోలీసు వారికి గాని లేదా 112/100 నంబర్లకు గాని తెలియపరచాలని ఆయనప్రజలను కోరారు.

## కేంద్ర రోడ్డు రవాణా రహదారుల మంత్రిత్వ శాఖ సెక్రెటరీ వి. ఉమా శంకర్ ను కలిసిన ఒంగోలు ఎంపీ మాగుంట



**ఒంగోలు క్రైం కౌంటర్ ప్రతినిధి ,**ఢిల్లీలో కేంద్ర రోడ్డు రవాణా రహదారుల మంత్రిత్వశాఖసెక్రటరీవి.ఉమా శంకర్ మర్యాదపూర్వకంగా ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులు రెడ్డి బుధవారం కలిశారు. ఈ సందర్భంగా అత్యవసర పరిస్థితులలో విమానాల దిగుటకు శింగరాయకొండ వద్ద ఎమర్జెన్సీ లాండింగ్ గతంలో ఏర్పాటుచేయడం జరిగిందని, ప్రస్తుతం, సదరు ఎమర్జెన్సీ లాండింగునకు ఇరువైపుల మరికొంత భూమిని సేకరించుటకు కేంద్ర రోడ్డు రవాణ హైవేస్ శాఖవారు చేసిన ప్రతిపాదనలపై అచ్చట స్థానిక నివాసులు స్థలాలు -- భూములు కలవారు దీనివలన వారి స్థానిక నివాసాలకు, వ్యవసాయ కార్యకలాపాలకు రోజువారి పనులకు ఎన్నో ఇబ్బందులు -- అంతరాయాలు కలుగునని ఈ విషయంపై స్థానికంగా విస్తృత సంప్రతింపులు అంచనా అవసరమున్నదని చెప్పారు .సదరు విషయాన్ని తిరిగి పరిశీలించవలసినదిగా కోరారు. రామాయపట్నం ఎన్ హెచ్- 544 జి (బెంగుళూరు - విజయవాడ ఎకనామిక్ కారిడార్) వయా చీమకుర్తి (65 కిమీ), ఎన్ హెచ్ 167 బిజీ రామయపట్నం పోర్ట్ (15కిమీ) వరకు పొడగింపు. త్రోవగుంట - చదలావాడ గ్రామం వరకు ఎన్హెచ్-216 బైపాస్ నందు 7.5 కిమీ మేర విద్యుద్ దీపాలు ఏర్పాటు చేయవలసినదిగా కోరారు. ఈ సందర్భంగా సెక్రటరీ ఆయన సానుకూలంగా స్పందించి సింగరాయకొండ ఈ ఎల్ ఎఫ్ కు ప్రత్యేక బృందాన్ని పంపిస్తానని, రామయపట్నం పోర్ట్ వరకు రోడ్డు చదలావాడ గ్రామం వరకు లైట్లు త్వరితగతిన పూర్తి చేస్తామని తెలిపారు.

## విద్యార్థులు క్రమశిక్షణతో విద్యను అభ్యసించాలి.. సి ఐ మాకినేని శ్రీనివాసరావు

### "విద్యే మనిషిని మహోన్నతుడిగా తీర్చిదిద్దుతుంది" -- విద్యాసంస్థల అధినేత.. ముద్దుల శ్రీనివాసులు







**పామూరు,ఫిబ్రవరి 11, క్రైం కౌంటర్** శ్రీ ఆదిత్య రత్నం జూనియర్ కాలేజీలో బుధవారం ఫేర్వెల్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ మాకినేని శ్రీనివాసరావు, పామూరు మండల విద్యాశాఖ అధికారి గరికిపాటి కరుణకుమారి, చంద్రశేఖరపురం మండల విద్యాశాఖ అధికారులు జగన్నాథం ప్రసాద్‌రావు, రాజాల కొండారెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సీఐ మాకినేని శ్రీనివాసరావు విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ జీవితంలో క్రమశిక్షణ, పట్టుదల, లక్ష్యసాధనతో ముందుకు సాగాలని సూచించారు. సమాజానికి ఉపయోగపడే పౌరులుగా ఎదగాలని ఆకాంక్షించారు.ఈ సందర్భంగా రత్నం విద్యాసంస్థల అధినేత, సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ మద్దుల శ్రీనివాసులు మాట్లాడుతూ "మనిషిని మహోన్నతుడిగా తీర్చిదిద్దేది విద్య. ఆ విద్య అందరికీ అందాలన్నదే మా ధ్యేయం" అని తెలిపారు. విద్యార్థులు ఉన్నత లక్ష్యాలతో ముందుకు సాగాలని సూచించారు. కార్యక్రమంలో ఆదిత్య జూనియర్ కాలేజ్ ప్రిన్సిపల్ రాగిపాటి నాగరాజు, రత్నం జూనియర్ కాలేజ్ ప్రిన్సిపల్ నగరికంటి వెంకటేష్, బెల్లంకొండ డిగ్రీ కాలేజ్ ఇన్‌చార్జి ప్రిన్సిపల్ ఎస్‌కే షరీఫ్ బాషా, డైరెక్టర్ నున్న మధునాయుడు పాల్గొన్నారు. విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు, స్మృతిచిహ్నాల ప్రదానం వేడుకలకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఫేర్వెల్ డే సందర్భంగా విద్యార్థులు తమ జ్ఞాపకాలను పంచుకుంటూ భావోద్వేగానికి గురయ్యారు. అధ్యాపకులు వారికి శుభాకాంక్షలు తెలుపుతూ భవిష్యత్తులో ఉన్నత స్థానాలను అధిరోహించాలని ఆకాంక్షించారు.

## పంటలకు ప్రాణసంకటం ఎలుకలు.. శాస్త్రీయ పద్ధతులతోనే సమర్థవంతమైన నివారణ

వ్యవసాయ రంగంలో రైతులు కేవలం ప్రతికూల వాతావరణం, చీడపీడలతోనే కాకుండా, ఎలుకల బెడదతో కూడా తీవ్రంగా నష్టపోతున్నారు. పంట ఎదుగుదల దశ నుంచి కోత వరకు ఎలుకలు చేసే విధ్వంసం దిగుబడిపై భారీ ప్రభావాన్ని చూపుతుంది. ఇవి కేవలం గింజలను తినడమే కాకుండా, మొక్కలను నరికివేయడం మరియు గట్లను తొలిచి నీరు వృథా అయ్యేలా చేస్తాయి. కాబట్టి, సకాలంలో మేల్కొని వీటిని అరికట్టడం రైతులకు ఎంతో కీలకం. ఎలుకల నివారణ చర్యలు చేపట్టే ముందు పొలం పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవడం అత్యంత ప్రధానమైన అంశం. పొలంలో కలుపు మొక్కలు లేకుండా చూసుకోవడం వల్ల ఎలుకలకు ఆవాసం దొరకదు. అలాగే, పొలం గట్లపై పెరిగే పిచ్చి పొదలను పూర్తిగా తొలగించాలి. ఎలుకలు తమ కలుగులను గట్ల లోపలే ఏర్పాటు చేసుకుంటాయి కాబట్టి, గట్లను పారతో చెక్కి సమానం చేయడం ద్వారా వాటి నివాసాలను ప్రాథమికంగా దెబ్బతీయవచ్చు.పొలంలో ఎన్ని ఎలుకలు ఉన్నాయో గుర్తించడానికి కలుగుల సంఖ్యను బట్టి నివారణా వ్యూహాలు ఖరారు చేయాలి.

# సినిమా



## బ్యూటీ విత్ బ్రెయిన్స్..

తెలుగు ఇండస్ట్రీలో ఒకప్పుడు గ్లామర్ ప్రపంచానికి, చదువుల లోకానికి మధ్య చాలా పెద్ద అగాథమే ఉండేది. సినిమాలు ఎంచుకుంటే చదువును పక్కన పెట్టాల్సిందే అనుకునేవాళ్లు. కానీ నేటి తరం హీరోయిన్లు ఆ పాత ఆలోచనలను పూర్తిగా చెరిపేస్తున్నారు. బ్యూటీ విత్ బ్రెయిన్స్ అనే మాటకు నిలువెత్తు నిదర్శనంగా నిలుస్తూ.. అటు వెండితెరపై స్టార్ డమ్ అనుభవిస్తూనే, ఇటు ఉన్నత విద్యలో గోల్డ్ మెడల్స్ సాధిస్తున్నారు. షూటింగ్ షెడ్యూల్స్, విదేశీ ప్రయాణాలతో ఎంత బిజీగా ఉన్నా సరే.. తమ చదువులను మాత్రం అస్సలు అశ్రద్ధ చేయడం లేదు. ఈ తరం హీరోయిన్లు కేవలం నటనకే పరిమితం కాకుండా డిగ్రీలు, పీజీలు, చివరికి డాక్టరేట్లు కూడా పూర్తి చేస్తూ అందరినీ ఆశ్చర్యపరుస్తున్నారు. ఈ జాబితాలో ముందుగా చెప్పుకోవాల్సింది లేటెస్ట్ సెన్సేషన్ శ్రీలీల గురించి. వరుస సినిమాలతో క్షణం తీరిక లేని షెడ్యూల్ ఉన్నప్పటికీ.. ఆమె తన ఎంబీబీఎస్ చదువును ఎక్కడా ఆపలేదు.

షూటింగ్ బ్రేక్స్‌లో, క్యారవాన్‌లో సమయం దొరికినప్పుడల్లా ఆన్‌లైన్ క్లాసులు వింటూ, సెట్స్ లోనే పుస్తకాలు చదువుతూ ఎంతో డెడికేషన్ చూపించారు. ఆ కష్టానికి ప్రతిఫలంగా తాజాగా ఆమె డాక్టర్ పట్టా అందుకున్నారు. ఇప్పుడు ఆమె అధికారికంగా క్వాలిఫైడ్ డాక్టర్. ఇటీవల ఆమె తన డిగ్రీని స్వీకరిస్తున్న వీడియో సోషల్ మీడియాలో విపరీతంగా వైరల్ అయ్యింది. గ్లామర్ ప్రపంచంలో ఉంటూనే ఇంతటి కఠినమైన కోర్సును పూర్తి చేయడం నిజంగా గ్రేట్ అని నెటిజన్లు ప్రశంసిస్తున్నారు. శ్రీలీల మాత్రమే కాదు, మన టాలీవుడ్ లో డాక్టర్ కమ్ యాక్టర్ల సంఖ్య గట్టిగానే ఉంది. ప్రస్తుతం వరుస ఆఫర్లతో దూసుకుపోతున్న మీనాక్షి చౌదరి కూడా వృత్తి రీత్యా వైద్యురాలే. ఆమె బ్యాచిలర్ ఆఫ్ డెంటల్ సర్జరీ పూర్తి చేశారు. కేవలం చదువు మాత్రమే కాదు, క్రీడల్లోనూ ఆమెకు మంచి ప్రవేశం ఉంది. హర్యానా తరపున స్టేట్ లెవెల్ స్విమ్మర్‌గా, బ్యాడ్మింటన్ ప్లేయర్‌గా రాణించారు. డెంటల్ డాక్టర్‌గా చదువు పూర్తయ్యాకే ఆమె మోడలింగ్, సినిమాల వైపు అడుగులు వేశారు.

ఇక అందరి ఫేవరెట్ సాయి పల్లవి గురించి ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. జార్జియాలో ఎంబీబీఎస్ పూర్తి చేసిన ఆమె, డాక్టర్ అయ్యాకే నటనను ఫుల్ టైమ్ కెరీర్‌గా మార్చుకున్నారు. ఇప్పటికీ ఆమెను అభిమానులు ప్రేమగా 'డాక్టర్ సాయి పల్లవి' అనే పిలుస్తుంటారు. భవిష్యత్తులో సినిమాలు మానేస్తే ఆసుపత్రి పెట్టుకుని సేవలందిస్తానని ఆమె చాలా సార్లు చెప్పారు. వీళ్ళ బాటలోనే మరికొందరు తారలు కూడా నడుస్తున్నారు. సీనియర్ హీరో రాజశేఖర్ పెద్ద కుమార్తె శివాని కూడా వైద్య విద్యను పూర్తి చేసింది. తండ్రి లాగే ఈమె కూడా డాక్టర్‌గా రాణించాలని ఆశ పడుతుంది. అనుకున్నట్లుగానే ఎంబిబిఎస్ పూర్తి చేయడమే కాదు.. ప్రాక్టీస్ కూడా చేస్తుంది శివానీ. ఓ వైపు సినిమాలు చేస్తూనే.. మరోవైపు తన ప్రొఫెషనల్ కెరీర్‌పై కూడా ఫోకస్ చేస్తుంది.

అలాగే ఉమామహేశ్వర ఉగ్రరూపస్య సినిమాతో మంచి గుర్తింపు తెచ్చుకున్న తెలుగమ్మాయి రూప కొడువాయూర్ కూడా వృత్తి రీత్యా డాక్టరే కావడం విశేషం. సినిమాల్లో బిజీగా ఉన్నప్పటికీ ఆమె తన వైద్య వృత్తిని గౌరవిస్తారు. ఇక స్టార్ డైరెక్టర్ శంకర్ కుమార్తె, హీరోయిన్ అదితి శంకర్ కూడా ఈ డాక్టర్ల జాబితాలోకే వస్తారు. వీళ్లంతా గ్లామర్ ఫీల్డ్ లో ఉంటూనే, సమాజానికి సేవ చేసే వైద్య వృత్తిని కూడా అభ్యసించి యువతకు ఆదర్శంగా నిలుస్తున్నారు. కేవలం వైద్య రంగమే కాదు, న్యాయశాస్త్రం, సైకాలజీ వంటి ఇతర రంగాల్లోనూ మన హీరోయిన్లు సత్తా చాటుతున్నారు. బలగం సినిమాతో అందరి మనసులు గెలుచుకున్న కావ్య కళ్యాణ్ రామ్ ఒక లాయర్ అని చాలా తక్కువ మందికి తెలుసు. పూణేలోని ప్రఖ్యాత సింబయాసిస్ లా స్కూల్ నుంచి ఆమె న్యాయశాస్త్రంలో పట్టా పొందారు. ఇక ఉప్పెన బ్యూటీ కృతి శెట్టి సినిమాల్లో నటిస్తూనే సైకాలజీ కోర్సును చదువుతున్నారు. అలాగే మ్యాడ్ సినిమాతో క్రేజ్ తెచ్చుకున్న శ్రీ గౌరీప్రియ డిజిటల్ మార్కెటింగ్ చేస్తూనే సంగీతంలోనూ శిక్షణ తీసుకున్నారు. ఇలా నేటి తరం హీరోయిన్లు చదువు, సినిమా.. ఇలా రెండింటినీ బ్యాలెన్స్ చేస్తూ దూసుకుపోతున్నారు.

సినిమాలతో పాటు చదువుల్లోనూ టాప్ మన హీరోయిన్లు.. బ్యూటీ విత్ బ్రెయిన్స్.. శ్రీలీల మెడిసిన్ అయిపోయింది.. డిగ్రీ కూడా తీసుకుంది.. అలా చదువుతో పాటు సినిమాలు చేస్తున్న హీరోయిన్లు చాలా మంది ఉన్నారు మన దగ్గర





## ఆరోగ్యానికి ఆరోగ్యం.. బలానికి బలం..

ఆయుర్వేదం, ఆయుష్షును గురించి తెలిపే ప్రాచీన భారతీయ వైద్య విధానం.. ఆహారాన్ని ఔషధంగా, ఔషధాన్ని ఆహారంగా పరిగణిస్తుంది. దీనికి ఉత్తమ ఉదాహరణ నువ్వుండలు.. నువ్వులు, బెల్లంతో కలిపి తయారుచేసే ఈ లడ్డూలు ఎన్నో సమస్యలను దూరం చేస్తాయి.. నువ్వుండలు చిన్నవిగా కనిపించినా, వీటి ఆరోగ్య ప్రయోజనాలు విస్తృతమైనవని ఆయుర్వేద నిపుణులు చెబుతున్నారు. ఏ సీజన్‌లోనైనా నువ్వుండలు శరీరానికి సహజమైన పోషకాలను అందిస్తూ, అనేక ఆరోగ్య సమస్యల నుండి రక్షణ కల్పిస్తాయి. బెల్లం నువ్వుండలు మంచి పోషకాహారం.. ఇవి కాల్చిన నువ్వులు, బెల్లం కలిపి చేసే సాంప్రదాయ, ఆరోగ్యకరమైన తీపి వంటకం. ఇది కాల్షియం, ఐరన్, యాంటీఆక్సిడెంట్లకు మంచి మూలమని.. దీనిని పెద్దవాళ్లు నుంచి చిన్న పిల్లల వరకు అందరూ తినవచ్చు..

నువ్వుండల ప్రయోజనాలు..

రోగనిరోధక శక్తి బలోపేతం: శీతాకాలంతోపాటు.. అన్ని కాలాల్లో ఇన్ఫెక్షన్లు సర్వసాధారణం. నువ్వుండలు రోగనిరోధక శక్తిని గణనీయంగా పెంచుతాయి. వీటిలో జింక్, ఐరన్, కాల్షియం వంటి ముఖ్యమైన ఖనిజాలు పుష్కలంగా ఉంటాయి. ఇవి రోగనిరోధక కణాల ఉత్పత్తికి సహాయపడతాయి. జింక్ టీ కణాల పనితీరును మెరుగుపరుస్తుంది. ఆయుర్వేదం ప్రకారం, నువ్వులు బృంహణకరం (పోషకమైనవి), బల్యం (బలాన్ని పెంచేవి), వాత-కఫ దోషాలను సమతుల్యం చేస్తాయి.

శరీరానికి సహజమైన వెచ్చదనం: నువ్వుండలు శీతాకాలపు చలి నుండి రక్షణ కల్పిస్తాయి. నువ్వులలోని ఆరోగ్యకరమైన కొవ్వు ఆమ్లాలు, ముఖ్యంగా పాలిఅన్‌శాచురేటెడ్ ఫ్యాటీ యాసిడ్స్, శరీరంలో మెటబాలిక్ హీట్‌ను ఉత్పత్తి చేస్తాయి. శరీరాన్ని లోపల నుండి వెచ్చగా ఉంచుతాయి. ఆయుర్వేదం నువ్వులకు వేడి గుణం ఉందని చెబుతుంది.. అంటే అవి శరీరంలో వేడిని పెంచుతాయి. నువ్వుల నూనెను గోరువెచ్చగా చేసి పాదాలకు మర్దనా చేయడం కూడా స్థానిక రక్త ప్రసరణను పెంచి, చలిని తగ్గిస్తుంది.

బలమైన ఎముకలు, కీళ్ల ఆరోగ్యం: నువ్వులు మొక్కల ఆధారిత కాల్షియంకు అద్భుతమైన మూలం.. ఎముకల నిర్మాణంలో కీలక పాత్ర పోషిస్తాయి. వీటిలో ఉండే మెగ్నీషియం, భాస్వరం ఎముకల సాంద్రతను పెంచి, ఆస్టియోపోరోసిస్ వంటి సమస్యలను నివారిస్తాయి. ముఖ్యంగా మహిళలకు నువ్వుండలు ఎముకల ఆరోగ్యానికి చాలా ముఖ్యమైనవి. ఆయుర్వేదం నువ్వులను అస్థి పోషక గుణం కలిగినవిగా వర్ణిస్తుంది. నువ్వుండలు కీళ్ల ఆరోగ్యాన్ని కూడా మెరుగుపరుస్తాయి. వీటిలోని యాంటీ ఇన్ఫ్లమేటరీ గుణాలు, ఒమేగా ఫ్యాటీ యాసిడ్స్ కీళ్ల వాపును, నొప్పుల తీవ్రతను తగ్గిస్తాయి. నువ్వుల నూనెతో మర్దనా చేయడం వాత దోషాన్ని తగ్గించి కీళ్లకు బలాన్నిస్తుంది.

మెరుగైన జీర్ణ ఆరోగ్యం: శీతాకాలంలో మలబద్ధకం, అజీర్తి సాధారణ సమస్యలు. నువ్వుండలలో కరిగే, కరగని ఫైబర్ అధికంగా ఉంటుంది. కరగని ఫైబర్ మలాన్ని మృదువుగా చేసి సులభంగా విసర్జనకు సహాయపడుతుంది. కరిగే ఫైబర్ పేగుల్లో మంచి బ్యాక్టీరియా పెరుగుదలను ప్రోత్సహిస్తుంది. ఆయుర్వేదం నువ్వులకు అనులోమన గుణం ఉందని చెబుతుంది. ఇది వాతాన్ని క్రిందికి కదిలించి మలబద్ధకాన్ని నివారిస్తుంది.

చర్మానికి, కణాల ఆరోగ్యానికి: నువ్వుండలు యాంటీ ఆక్సిడెంట్లకు నిలయం. ఇవి వృద్ధాప్య ఛాయలను అరికట్టి చర్మాన్ని తాజాగా ఉంచుతాయి. నువ్వులలోని సెసమిన్, సెసమాలిన్ వంటి యాంటీ ఆక్సిడెంట్లు ఫ్రీ రాడికల్స్‌తో పోరాడి కణాల నష్టాన్ని తగ్గిస్తాయి. ఆయుర్వేదం ప్రకారం, నువ్వులకు రసాయన గుణం ఉంది. ఇది సప్త ధాతువులను (రస, రక్త, మాంస, మేదో, అస్థి, శుక్ర) పరిపుష్టం చేస్తుంది. నువ్వుల నూనెను చర్మానికి రాసుకోవడం వల్ల యవ్వనపు బిగుతుదనం వస్తుంది

గుండె ఆరోగ్యం, శక్తి: నువ్వుల్లోని ఆరోగ్యకరమైన కొవ్వులు, ముఖ్యంగా ఒలిక్ యాసిడ్, రక్తంలో చెడు కొలెస్ట్రాల్ (ఎల్డీఎల్) స్థాయిలను తగ్గించి, రక్త నాళాలను ఆరోగ్యంగా ఉంచుతాయి. ఇది గుండె జబ్బుల ప్రమాదాన్ని తగ్గిస్తుంది. ఆయుర్వేదం నువ్వులు రక్త ప్రసరణను మెరుగుపరుస్తాయని చెబుతుంది. కార్బోహైడ్రేట్లు, ఆరోగ్యకరమైన కొవ్వులు తక్షణ -- నిరంతర శక్తిని అందించి, రోజంతా చురుకుగా ఉంచుతాయి.

రక్తహీనత నివారణ: రక్తహీనతతో బాధపడేవారికి నువ్వుండలు ఒక అద్భుతమైన పరిష్కారం. నువ్వులలో అధికంగా ఉండే ఐరన్ హిమోగ్లోబిన్ ఉత్పత్తికి సహాయపడి, శరీరంలో ఆక్సిజన్ సరఫరాను మెరుగుపరుస్తుంది. నల్ల నువ్వులు రక్త వర్ధకంగా పనిచేస్తాయని ఆయుర్వేదం పేర్కొంటుంది.

నువ్వుండలు కేవలం ఒక రుచికరమైన స్వీట్ లాంటి పదార్థం కాదు.. అవి రోగనిరోధక శక్తి, ఎముకల ఆరోగ్యం, జీర్ణ శక్తి, గుండె ఆరోగ్యం, రక్తహీనత నివారణ, శరీరానికి వెచ్చదనం అందించే శక్తివంతమైన ఆయుర్వేద ఔషధం.. ఈ ప్రాచీన ఆహారపు అలవాటు మన పూర్వీకుల ఆరోగ్యం వెనుక ఉన్న రహస్యాన్ని తెలియజేస్తుంది. ఆధునిక ఆహార నియమాల వెంట పరుగులెత్తే బదులు, మన సాంప్రదాయంలో ఉన్న ఈ అద్భుతమైన నువ్వుల్లాంటి పదార్థాన్ని తిరిగి జీవితంలో భాగం చేసుకోవడం ద్వారా సంపూర్ణ ఆరోగ్యాన్ని సొంతం చేసుకోవచ్చంటున్నారు ఆరోగ్య నిపుణులు.. వీటిని ఎప్పుడైనా.. ఏ సమయంలోనైనా తినవచ్చంటున్నారు.

## వచ్చాడయ్యో పోటుగాడు.!

ఫిబ్రవరి 15న కొలంబో వేదికగా జరగనున్న భారత్, పాకిస్థాన్ హై వోల్టేజ్ టీ20 పోరుకు రంగం సిద్ధమైంది. గత కొద్ది రోజులుగా ఈ మెగా ఫైట్‌పై నెలకొన్న సందిగ్ధతకు తెరదించుతూ, ఐసీసీ గట్టి హెచ్చరికలతో పాకిస్థాన్ క్రికెట్ బోర్డు ఎట్టకేలకు మెడలొంచింది. ఐసీసీ నిబంధనలను తోసిపుచ్చడంతో చేసేది లేక పాక్ జట్టు బరిలోకి దిగేందుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఈ నేపథ్యంలో పాక్ కెప్టెన్ సల్మాన్ అలీ అఘా చేసిన వ్యాఖ్యలు క్రీడా వర్గాల్లో ఆసక్తిని పెంచాయి. గతంలో ఆసియా కప్‌లో ఎదురైన ఘోర పరాజయాలను గుర్తు చేసుకుంటూనే, ఈసారి మాత్రం టీమిండియాపై విజయం సాధిస్తామని సల్మాన్ అలీ అఘా ధీమా వ్యక్తం చేశారు. ప్రస్తుతం తమ జట్టులో ఉన్న సమతుల్యత, ఆటగాళ్ల అద్భుతమైన ఫామ్ తమకు ప్రధాన బలమని నొక్కి చెప్పారు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న పాక్ అభిమానులకు ఈ విజయంతో కానుక ఇస్తామని సల్మాన్ ప్రగల్భాలు పలికారు. అటు పీసీబీ మాజీలు కూడా ఇది తమకు ప్రతిష్టాత్మకమైన పోరాటమని, మైదానంలో టీమిండియాను ఎదుర్కోవడానికి పక్కా వ్యూహాలు సిద్ధం చేశామని చెప్తున్నారు.

అయితే, చారిత్రక గణాంకాలను పరిశీలిస్తే, భారత్, పాకిస్థాన్ జట్లు ఇప్పటివరకు 16 అంతర్జాతీయ టీ20 మ్యాచ్‌లలో తలపడగా, అందులో టీమిండియా 13 విజయాలతో తిరుగులేని ఆధిపత్యాన్ని ప్రదర్శిస్తోంది. పాక్ కేవలం మూడు సార్లు మాత్రమే గెలిచింది. ముఖ్యంగా ప్రపంచకప్ వేదికలపై భారత్ ఆధిపత్యం స్పష్టంగా కనిపిస్తోంది. ఎనిమిది మ్యాచ్‌లలో భారత ఏడుసార్లు విజయకేతనం ఎగురవేయగా, పాక్ ఒకే ఒక్కసారి విజయం సాధించింది. ఈ రికార్డులు భారత జట్టు ఆత్మవిశ్వాసాన్ని రెట్టింపు చేస్తూ ఉండగా, పాక్ జట్టుపై ఒత్తిడిని పెంచుతున్నాయి. సల్మాన్ అలీ అఘా చేసిన వ్యాఖ్యలు ఆ జట్టుపై అదనపు ఒత్తిడిని పెంచే అవకాశం ఉంది. 2026 వరల్డ్ కప్ వేటలో ఈ మ్యాచ్ ఇరు జట్లకు అత్యంత కీలకం కానుంది. కొలంబో స్టేడియం అభిమానుల కోలాహలంతో నిండిపోనుండగా, సల్మాన్ అలీ అఘా చెప్పినట్లుగా పాక్ కొత్త చరిత్ర సృష్టిస్తుందా లేక సూర్యకుమార్ సేన తన రికార్డును పదిలపరుచుకుంటుందా అన్నది సర్వత్రా ఆసక్తి రేకెత్తిస్తోంది.




## అల్లుడి నోట్లో శనిలా..

భారత క్రికెట్ నియంత్రణ మండలి(బీసీసీఐ) 2025-2026 సీజన్‌కు ప్రకటించిన సెంట్రల్ కాంట్రాక్ట్ లిస్టులో అనేక కీలక మార్పులు చోటుచేసుకున్న సంగతి తెలిసిందే. యువ వికెట్ కీపర్ బ్యాట్స్‌మెన్ ఇషాన్ కిషన్‌కు ఈసారి ఊహించని షాక్ తగిలింది. గత సైకిల్‌లో కాంట్రాక్ట్ పొందిన ఇషాన్.. తాజాగా ప్రకటించిన జాబితాలో చోటు దక్కించుకోలేకపోయాడు. దేశవాళీ క్రికెట్‌లో అద్భుత ప్రదర్శన చేసి టీ20 ప్రపంచకప్ జట్టులోకి తిరిగి వచ్చినప్పటికీ, గత ఏడాది కాలంలో ఒక్క అంతర్జాతీయ మ్యాచ్ కూడా ఆడకపోవడమే అతను కాంట్రాక్ట్ కోల్పోవడానికి ప్రధాన కారణంగా బీసీసీఐ వర్గాలు వెల్లడించాయి. ఈసారి బీసీసీఐ మొత్తం 30 మంది పురుషులు, 21 మంది మహిళా క్రికెటర్లకు వార్షిక రిటైనర్లను మంజూరు చేసింది. ఈసారి గ్రేడింగ్ విధానంలో కూడా మార్పులు చోటుచేసుకున్న విషయం విదితమే. గతంలో ఉన్న ఏ ప్లస్ గ్రేడ్‌ను పూర్తిగా తొలగించి, ఆటగాళ్లను గ్రూప్ ఏ, బీ, సీలుగా వర్గీకరించింది.

ముఖ్యమైన అవుట్‌లైనర్లు, కారణాలు:

ఇషాన్ కిషన్: దేశవాళీ టోర్నమెంట్లలో మంచి ఫామ్‌ను కనబరిచినప్పటికీ, ఒక సంవత్సరం పాటు అంతర్జాతీయ మ్యాచ్‌లు ఆడకపోవడం అతని కాంట్రాక్ట్ కోల్పోవడానికి ముఖ్య కారణం.

మహమ్మద్ షమీ: ఇషాన్ కిషన్‌తో పాటు సీనియర్ పేసర్ మహమ్మద్ షమీ పేరు కూడా ఈ జాబితాలో కనిపించకపోవడం విశ్లేషకులను షాక్‌కు గురిచేసింది. గాయాల కారణంగా ఎక్కువ కాలం జట్టుకు దూరంగా ఉండటంతో,బీసీసీఐ భవిష్యత్ ప్రణాళికల్లో అతనికి ప్రాధాన్యం తగ్గినట్లు తెలుస్తోంది. ఇది సెలెక్టర్లు అతనికి భవిష్యత్ జట్టులో స్థానం లేదనే సంకేతంగా భావిస్తున్నారు.

ఇతర ఆటగాళ్లు: సర్ఫరాజ్ ఖాన్, రజత్ పాటిదార్, ముఖేష్ కుమార్‌లు కూడా ఈ ఏడాది సెంట్రల్ కాంట్రాక్ట్‌లో చోటు కోల్పోయారు.

గ్రేడింగ్‌లో ప్రముఖ మార్పులు:

విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ: సీనియర్ ఆటగాళ్లు విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మలను గ్రూప్ బీలో ఉంచడం మరో ముఖ్య పరిణామం. టెస్టులు, టీ20లకు పరిమితం కావడంతో, వారు కేవలం ఒక ఫార్మాట్ ఆటగాళ్లుగా మారడం వల్ల టాప్ గ్రేడ్‌కు అర్హత కోల్పోయినట్లు తెలుస్తోంది.

శుభ్‌మాన్ గిల్: శుభ్‌మాన్ గిల్ తొలిసారిగా గ్రూప్ ఏలోకి ప్రవేశించాడు. రెండు ఫార్మాట్‌ల కెప్టెన్‌గా కొనసాగుతున్న గిల్‌తో పాటు జస్ప్రీత్ బుమ్రా, రవీంద్ర జడేజాలు టాప్ గ్రేడ్‌లో కొనసాగుతున్నారు.

జాబితా కుదింపు: ఈసారి పురుషుల జాబితాను గత 34 మంది నుంచి 30 మందికి తగ్గించారు.

కొత్తగా వచ్చింది: సాయి సుదర్శన్ ఈ జాబితాలో కొత్తగా చోటు దక్కించుకున్న ఏకైక ఆటగాడు కావడం విశేషం.

బీసీసీఐ ఈ నిర్ణయాల ద్వారా ఆటగాళ్ల ఫామ్, ఫిట్‌నెస్, అంతర్జాతీయ మ్యాచ్‌లలో భాగస్వామ్యం, భవిష్యత్ ప్రణాళికలకు ప్రాధాన్యత ఇస్తుందని స్పష్టమవుతోంది.



Printed at Sunday printing press 3_4297 Saraswati complex SVN colony. guntur.ap 522006. Published by Katikala Vara Prasad. at H.No. 1-94, Nekunampuram, Pokur, Prakasam, Andhra Pradesh - 523113. Editor. Katikala Vara Prasad. RNI- 2015/62250, Reg No: APTEL/25/A2843. Ph:9849707349 email:kvp6858@gmail.com